పత్రికా ప్రకటన

విజయవాడ. తేది 06.01.2021

## రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ శ్రీ అరూప్ కుమార్ గోస్వామి ప్రమాణస్వీకారం చేశారు.

స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ ఉదయం 10.13 గంటలకు జస్టిస్ శ్రీ అరూప్ కుమార్ గోస్వామి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్మోహనరెడ్డి హాజరయ్యారు.

తొలుత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ అరూప్ కుమార్ గోస్వామిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ బి.యస్. భానుమతి చదివి వినిపించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాధ్‌దాస్ ప్రొసీడింగ్స్ నిర్వాహణకోసం గవర్నరును కోరారు. అనంతరం రాష్ట్ర గవర్నరు శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ ఉదయం 10.13 గంటలకు జస్టిస్ శ్రీ అరూప్ కుమార్ గోస్వామి చేత రాష్ట్ర ప్రధానన్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేయించారు.

సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జస్టిస్ శ్రీ అరూప్ కుమార్ గోస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం రాష్ట్రప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామికి రాష్ట్ర గవర్నరు బిశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహనరెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి కొంతకాలంపాటు అస్సాం హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పనిజేశారు. అనంతరం సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొంది, ది. 15.10.2019 తేదీన బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి స్వస్థలం అస్సాం రాష్ట్రంలోని జోర్హాత్. ఆయన తొలుత అరుణాచల్ ప్రదేశ్ బార్‌కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన ప్రస్థానం ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రవీణ్‌కుమార్ , జస్టిస్ శేషసాయి, జస్టిస్ సత్యనారాయణమూర్తి, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ దుర్గాప్రసాద్, జస్టిస్ లలిత, జస్టిస్ యం. వెంకటరమణ, జస్టిస్ బి. దేవానంద్, జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ విజయలక్ష్మి, జస్టిస్ రమేష్‌లు పాల్గొన్నారు. వీరితోపాటు పలువురు మాజీ న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉన్నత స్థాయి అధికారులు, రాజ్యసభసభ్యులు విజయసాయిరెడ్డి, రాష్ట్రమంత్రులు వెలంపల్లి శ్రీనివాస్, ఆదిమూలపు సురేష్, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లాది విష్ణు, జిల్లా కలెక్టరు ఏ.యండి. ఇంతియాజ్, పలువురు ఉన్నతస్థాయి అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

(సహాయ సంచాలకులు, రాష్ట్ర సమాచార కేంద్రం, విజయవాడ వారి ద్వారా జారీ చేయడమైనది.)